స్తంభాద్రిపై గిరి ప్రదక్షిణ

ఈనెల 18న ప్రారంభానికి సన్నాహాలు

- కొండ చుట్టూ ప్రదక్షిణ అనంతరం కొండపై దివ్యజ్యోతి దర్శనం
- ప్రతీ నెలా స్వాతి నక్షత్రం రోజున నిర్వహణ



ఖమ్మంగాంధీచౌక్: అరుణాచలం, యాదగిరిగుట్ట మాదిరిగానే ఖమ్మంలోనూ గిరి ప్రదక్షిణ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఖమ్మంకు మూలమైన స్తంభాద్రి చరిత్రను మరింతగా కీర్తింపచేసేలా మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. త్రేతాయుగం నాటి స్వయంభు దివ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న స్తంభాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి (గుట్ట) సన్నిధిలో లోక కల్యాణార్థం కొండచుట్టూ గిరిప్రదక్షణ నిర్వహించాలని నిర్ణయించారు. స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఈనెల 18న గిరి ప్రదక్షిణను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజున స్తంభాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేస్తారు. సాయంత్రం 5-30 గంటలకు గిరి ప్రదక్షిణ నిర్వహించి, 6-30 గంటలకు ప్రత్యేక వేదికపై దివ్య జ్యోతి దర్శనం కల్పిస్తారు.

స్తంభాద్రికి ఘన చరిత్ర..

స్తంభాద్రి గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధారంగానే ఖమ్మం ఆవిర్భవించింది. ప్రాచీన దివ్యక్షేత్రంగా ఈ ఆలయానికి చరిత్ర ఉంది. త్రేతాయుగంలో మౌద్గల్య మహాముని తన శిష్య బృందంతో గుహలో తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమయ్యారని చరిత్ర చెబుతుంది. ఈ కొండపై స్వామి దక్షిణ ముఖంగా గుహలో వెలిశాడు. స్తంభ నుంచి స్వామి ఉద్భవించటంతో ఈ క్షేత్రానికి స్తంభాద్రి అని పేరు వచ్చింది. కాలక్రమేణ స్తంభాద్రిపురంగా, ఖమ్మం మెట్టుగా, ప్రస్తుతం ఖమ్మంగా వాడుకలో ఉంది. కాకతీయ రాజు ప్రతాపరుద్రుడి కాలంలో ఆలయాన్ని లకుమారెడ్డి, వేమారెడ్డి సోదరులు స్వామిని దర్శించి ఆలయ నిర్మాణం చేశారని చరిత్ర చెబుతుంది. ఆలయంలో వినాయకుడు, దత్తాత్రేయుడు, పంచముఖ ఆంజనేయస్వామి, శనేశ్వరుడు వంటి దేవతామూర్తులు ఉన్నారు. ప్రధాన గర్భాలయంలో ఓ శిలలో స్వామి వారు లక్ష్మీసమేతుడై కొలువుదీరి దర్శనమిస్తారు.

భక్తుల కొంగు బంగారం..

శ్రీ స్తంభాద్రి నరసింహున్ని భక్తులు సంతాన ప్రదాయకుడిగా భావిస్తారు. ఆలయ కోనేరు వద్ద ఉన్న గారచెట్టుకు చీర కొంగును కడితే సంతానం కలుగుతుందని నమ్మకం. కోర్కెలు తీర్చే స్వామిగా కూడా ఈ క్షేత్రానికి పేరుంది. ఈ ఆలయంలో ప్రతీ ఆదివారం పానకాభిషేకం, గ్రహదోష నివారణ పూజలు చేస్తారు. ప్రతీ వైశాఖ పౌర్ణమిన బ్రహ్మోత్సవాలు, శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు, ఆశ్వయుజమాసంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామి వారి ఊరేగింపు, జమ్మిబండపై షమీపూజ, పారువేట వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇక నుంచి నూతనంగా మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెరలేపారు.


స్తంభాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం

స్వామి వారి కీర్తనలతో..

శ్రీ లక్ష్మీనృసింహుని జన్మ నక్షత్రం రోజున స్వామి వారిని స్మరిస్తూ, కోరిన కోర్కెలు తీర్చాలని ప్రార్థిస్తూ స్తంభాద్రి కొండ చుట్టూ భక్తుల గిరి ప్రదక్షిణం జరుగుతుంది. ఈ ప్రదక్షణంలో భక్తులు స్వామి వారి నామ కీర్తనలు చేస్తూ, జయ కేతనాల నడుమ ప్రదక్షిణలు చేసే విధంగా ప్రణాళిక చేశారు. కొండపై ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన దివ్య జ్యోతి దర్శనం వలన ఆరోగ్యం, ఐశ్వర్యం, మనోవాంఛ కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

ఆలయానికి మరింత ప్రతిష్ట



ఖమ్మం చరిత్రను ఇనుమడించే విధంగా, స్తంభాద్రి కొండ ప్రతిష్టను పెంచేందుకు గిరి ప్రదక్షిణ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులు గిరి ప్రదక్షణలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి. ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజున ఈ ప్రదక్షిణ సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించబడుతుంది.

– కొత్తూరు జగన్మోహన్ రావు, ఈఓ

క్లుప్తంగా

రేషన్‌కార్డు తొలగించారని ఆందోళన


కార్డును చూపిస్తున్న వీరబాబు దంపతులు

నేలకొండపల్లి: రేషన్‌కార్డు తొలగించారని స్థానిక తహసీల్దార్ ఎదుట ఓ కుటుంబం శనివారం ఆందోళన చేపట్టింది. మండలంలోని మండలంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరబాబు, రాధిక దంపతులు ఇరువురు కుమార్తెలతో ఒక రేషన్ కార్డు ఉంది. ఈ మేరకు ఈ నెల బియ్యం తీసుకునేందుకు వెళ్లగా వారి కార్డుని తొలగించారని డీలర్ తెలపడంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారులను ప్రశ్నించగా సంబంధిత అధికారులు వారికి తెలియదనడంతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. జనవరిలో కూడా రేషన్ బియ్యం తెచ్చుకున్నామని, పేర్ల తొలగింపు దరఖాస్తు కూడ చేసుకోలేదన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుని రేషన్‌కార్డును పునరుద్ధరించాలని కోరారు.

ముగిసిన శిక్షణ తరగతులు


విద్యార్థులతో కళాశాల సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్థమెటిక్, రీజనింగ్, ఎనలైటికల్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు ప్రిన్సిపాల్ మొహ్మద్ జాకీరుల్లా తెలిపారు. టాస్క్ ట్రైనర్ బి.భాస్కర్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులు శిబిరంలో పాల్గొన్నార న్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ ఎన్.మాధవి, మెంటార్ వేలాద్రి, అధ్యాపకులు డాక్టర్ ఎంవీ.రమణ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి ఆశయాన్ని నెరవేర్చిన కుమారులు


వీరభద్రంను సన్మానిస్తున్న గ్రామస్తులు

రఘునాథపాలెం: గ్రామస్తుల కోసం కల్యాణమండపం నిర్మించాలనుకున్న వ్యక్తి మరణించినా ఆయన ఆశయాన్ని కుమారులు నెరవర్చారు. మండలంలోని కోయచలకకు చెందిన కొదుమూరి పురుషోత్తం(80) గ్రామంలో కల్యాణమండపం నిర్మించాలని భావించి ఏర్పాట్లు చేస్తుండగా ఐదేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఆయన పెద్ద కుమారుడు వీరభద్రం సహా మిగతా కుమారులు, కుమార్తెలు తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలని నిర్ణయించుకోగా మాజీ సర్పంచ్ హరిప్రసాద్ సహకరించడంతో కల్యాణమండపం సిద్ధమైంది. ఈ మండపాన్ని ఆదివారం ప్రారంభించగా వీరభద్రంను స్థానికులు సన్మానించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సంక్రాంతికి వస్తున్నాం..
వినోద	తండేల్
సాయిరాం	లైలా
ఆదిత్య	బ్రహ్మా ఆనందం
శ్రీనివాస	కెప్టెన్ అమెరికా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	24		20
బెండకాయ	38	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	44	చుక్కకూర	3
బీర	48		20
దొండ	28	తోటకూర	3
పొట్లకాయ	34		20
చిక్కుడు	44	గోంగూర	4
గోరుచిక్కుడు	48		20
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	48		40
క్యారెట్	24	పుదీన	1
బీట్‌రూట్	28		25
క్యాప్సికం	48	-ఖమ్మం వ్యవసాయం	

సిండికేట్ కావడంతోనే మిర్చి ధర పతనం


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: గతేడాది రూ.25 వేల ధర పలికిన మిర్చి ఇప్పుడు రూ.13 వేల కంటే తక్కువగా పలుకుతుందని, ధర సగానికి సగం పడిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని, వ్యాపారులు సిండికేటు కావడతోనే మిర్చి ధర భారీగా పతనమైందని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే రైతు సంఘాలు, వ్యాపారులతో సమావేశం నిర్వహించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గుగ్రం అచ్చయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు నాగేశ్వరరావు, పాశం అప్పారావు, కేశోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షియల్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ పోటీల్లో విజేతగా నిలిచిన ఖమ్మంకు చెందిన కరాటే వేణును బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ సంఘం కార్యాలయంలో శనివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు, దాసరి శ్రీనివాస్, ఆనంద్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు, డిమాండ్ చేశారు. ఈ మేరకు హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం కాల్వొడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి ఎన్నికల హామీని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల అమలు ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, లక్ష్మినారాయణ, మల్లికార్జునరావు, బొట్ల విద్యాసాగర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

కామేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కోలా దర్గయ్య అన్నారు. పార్టీ ఆధ్వర్యాన ఈ నెల 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి క్వింటాకు రూ.25 వేలు చెల్లించాలన్నారు.

18న ఆందోళన

ఖమ్మంమయూరిసెంటర్: మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్చి రైతులు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వానికి ధర పెరుగుదలకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదన్నారు. రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మిర్చి బోర్డు ఏర్పాటుచేయాలి


మిర్చి కల్లం వద్ద నాయకులు

కూసుమంచి: ఖమ్మం కేంద్రంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ డిమాండ్‌చేశారు. శనివారం మండలంలోని పోచారం, ముత్యాలగూడెం గ్రామాల్లో మిర్చి కల్లాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈనెల 18న ఖమ్మంలోని మార్కెట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, మల్లెల సన్మంతరావు, వెంకన్న పాల్గొన్నారు.

ఆలయంలో దర్వాజ ఏర్పాటు


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో పాత దర్వాజ కూలిపోవడంతో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాల నడుమ నూతన దర్వాజను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై కూచిపూడి జగదీష్ ప్రారంభించారు.

చికెన్ షాపుల్లో తనిఖీ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని చికెన్ సెంటర్లు, రెస్టారెంట్లు, హోటళ్లలో కేఎంసీ శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శనివారం తనిఖీ చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు 34 కేజీలను సీజ్ చేశారు. నిల్వ ఉన్న మాంసం గుర్తించి రూ.14 వేల జరిమాన విధించినట్లు సిబ్బంది తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, పి.వెంకటేశ్వర్లు, షేక్ బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘాల ఏర్పాటుపై దిశానిర్దేశం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు ఆర్పీలతో మెప్మా అధికారులు శనివారం కేఎంసీలో సమావేశం నిర్వహించారు. ఒక్కో ఆర్పీ ఆధ్వర్యంలో కనీసం 6 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు.

విజ్ఞానయాత్రలో విద్యార్థులు


విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

రఘునాథపాలెం: ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞానయాత్రకు వెళ్లారు. ఈ మేరకు వరంగల్‌లోని కాకతీయుల కోట, జూపార్క్, భద్రకాళి దేవాలయం, వెయ్యి స్తంభాల గుడి, రామప్పదేవాలయంను సందర్శించినట్టు హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

కాల్వలను పరిశీలించిన అధికారులు


గండి పడిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కామేపల్లి: మండలంలోని పాన్నేకల్ బుగ్గవాగు సమీపంలోని ఆనకట్టు కాల్వలను శనివారం ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు పుల్లూరు బుగ్గవాగు ఆనకట్టు నుంచి వచ్చే కుడి, ఎడమ కాల్వ గండ్లు పడి దెబ్బతినడంతో ఆయకట్టు పొలాలకు నీరు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా సమస్యను ఇరిగేషన్ అధికారులకు తెలపారు. ఈ మేరకు హైదరాబాద్ ఆపరేషన్, మెయింటెనెన్స్ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సత్యనారాయణ కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.. ఐదు కిలోమీటర్ల మేర సిల్టు తొలగించి, సీసీ గైడ్ వాల్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసచార్యులు, డీఈఈ శంకర్, ఏఈఈ రమేశ్, గింజల నరసింహారెడ్డి, వల్లభనేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కీలకంగా ఉండాలి


పువ్వాడతో కమ్మ మహాజన సంఘం కమిటీ

ఖమ్మంమయూరిసెంటర్: సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయన్ని శనివారం ఖమ్మంలో కలిశారు. రాజకీయాలకు అతీతంగా నూతనంగా ఏర్పడిన కమిటీ పనిచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్ రావు, నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు మురళీకృష్ణ, బండి రవి కుమార్, వల్లభనేని రామారావు, జశ్వంత్, వెంకట అప్పారావు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం నిర్వహించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. వృక్షార్చన పోస్టర్లను తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి


మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

ఖమ్మంమయూరిసెంటర్: కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడంతో ఉపయోగం ఉండదని, చట్టం చేయటంతోనే న్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కులగణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. **పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ...** మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాకు కనీసం రూ.25 వేలు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, శ్రీనివాసరావు, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాచారం..

విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జె.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు రఘునాథపాలెం, పువ్వాడనగర్, శివాయిగూడెం, గ్రీన్‌కాలనీ, జింకలతండా క్రాస్‌రోడ్డు, కోయచలక, పారిశ్రామిక ఫీడర్ పరిధిలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ప్రశాంతినగర్ ఫీడర్ పరిధిలో....

ఖమ్మంఅర్బన్: నగరంలోని 6వ డివిజన్ ప్రశాంతినగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బల్లేపల్లి సెక్షన్ ఏఈ పి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రశాంతినగర్, బాలాజీనగర్, యుపీహెచ్‌కాలనీ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఇస్లామిక్ బహిరంగ సభ

ఖమ్మంఅర్బన్/ఖమ్మం మామిళ్లగూడెం: ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని మదర్సాలో ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు సన్మానం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సప్తకళల సమ్మేళనం..



మాట్లాడుతున్న రవి

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఫైర్ ప్రార్థవిక అండ్ పండు ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో సప్తకళల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం కళా పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత తెలిపారు. శనివారం కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లపై నిర్వాహకులతో జరిపిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాలకు చెందిన భిన్నమైన కళాకారులచే విభిన్నమైన కళలను ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు, కళాభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం..

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ గ్రామంలో ఆదివారం లయన్స్‌క్లబ్, ఖమ్మం ఆధ్వర్యాన శ్రీదేవి నర్సింగ్ హోమ్, శ్రీనివాస హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సేవాలాల్ జీవితం అనుసరణీయం


ఖమ్మం మామిళ్లగూడెం: కేక్ కట్ చేస్తున్న దృశ్యం


కూసుమంచి: గంగబండతండాలో..


నేలకొండపల్లిలో..

ఖమ్మం మామిళ్లగూడెం: బంజారాల ఆరాధ్యుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవితం అనుసరణీయమని పలువురు వక్తలు అన్నారు. సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, డాక్టర్లు శ్యాం కుమార్, నారాయణమూర్తి, పెద్దపాక నాగభూషణం, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రూ నాయక్, శ్రీనివాస్ నాయక్, నజీమా, జ్యోతి, సంధ్య, ప్రమీల, కృష్ణవేణి, త్రివేణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో..

బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ శ్రీనివాస్ రెడ్డి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మోర్చా ప్రధాన కార్యదర్శులు జాటోత్ మోహన్, భట్టు రమేష్, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, మధు, బాలాజీ, మహేందర్, హరిలాల్, వెంకట నారాయణ యాదవ్, రేఖ సత్యనారాయణ, మాధవ్, నాగరాజు, శ్యామ్, ఉపేందర్ ఉన్నారు.

కూసుమంచి: మండలంలోని గంగబండతండాలో భోగ్ బండారో వేడుకలు నిర్వహించారు. పూజలు నిర్వహించి వేడుకలను నిర్వహించారు. మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, సోమ్లా నాయక్, జగిత్యా నాయక్, నాగేశ్వరరావు, సైదులు, చాంప్లా ఉన్నారు.

నేలకొండపల్లి: మండలంకేంద్రంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటేశ్వరరావు, ఇస్లావత్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.